# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 జనవరి 31, 2015

నిజాం రాజులు కట్టించిన మోండా మార్కెట్‌ను ఆధునీకరించి అభివృద్ధి పరచాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. సికింద్రాబాద్ మోండా మార్కెట్‌ను శనివారం ముఖ్యమంత్రి సందర్శించారు. 143 సంవత్సరాల క్రితం 1872 లోనే అప్పటి నిజాం రాజు ఎంతో ముందు చూపుతో నిర్మించిన మోండా మార్కెట్ నేటికి చెక్కు చెదరలేదని ముఖ్యమంత్రి అన్నారు. కూరగాయల షాపులను, మాంసాహార షాపులను, ఇతర గృహోపయోగ వస్తువులు విక్రయించే షాపులను ముఖ్యమంత్రి సందర్శించారు. ఆ కాలంలోనే రెండు మూడు ఫీట్ల ఎత్తు గద్దెలు నిర్మించి కూరగాయలు అమ్మేందుకు కేటాయించడాన్ని ముఖ్యమంత్రి గమనించారు. మటన్ షాపులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టి నిర్మించడాన్ని ముఖ్యమంత్రి నిశితంగా పరిశీలించారు. మటన్ మార్కెట్‌లో విశాలమైన గదులు ఉండడంతో పాటు ఈగలు, దోమలు రాకుండా జాలి కూడా పెట్టారు. అప్పుడు పెట్టిన జాలి ఇప్పటి వరకు చెక్కు చెదరక పోవడాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. మార్కెట్‌లో కూరగాయలు, పండ్లు, చేపలు, మాంసం, ఇతర వస్తువులు అమ్మేవారితో ముఖ్యమంత్రి మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మార్కెటంతా దాదాపు 40 నిమిషాల పాటు కలియతిరిగారు. ఈ మార్కెట్‌ను అభివృద్ధి చేస్తామని హామినిచ్చారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలి, మంత్రులు నాయిని నర్సింహరెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్, జిహెచ్ఎంసి కమీషనర్ సోమేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం